తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
గురువారం
21 ఆగస్టు 2025
Follow :




# రైతు, పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**శేరిలింగంపల్లి, ఆగస్టు 20 (జనంసాక్షి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ కార్యాలయం వద్ద 3 ఎకరాల ప్రభుత్వ స్థలంలో 50 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించనున్న జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం, సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల శంకుస్థాపన కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రజాపతుల కమిటీ చైర్మన్ అరికపూడి గాంధీతో సహ పలువురు పాల్గొన్నారు.
రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత ప్రభుత్వం పేదలు, రైతుల అభ్యున్నతి కోసం పనిచేస్తుందని, గత ప్రభుత్వంలో ధరణి పోర్టల్ ద్వారా వేల ఎకరాల భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకున్నారని విమర్శించారు. ఈ దివాలాకోరు వ్యవస్థను ప్రస్తుత ప్రభుత్వం పూర్తిగా తొలగించిందని, రాష్ట్ర ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రంగారెడ్డి, గండిపేట, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్‌లోని నాలుగు రిజిస్ట్రేషన్ కార్యాలయాలను సమీకృతం చేసి గచ్చిబౌలిలో ఆధునిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంగా నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో విప్లవాత్మక సంస్కరణలు చేపడతామని, రాష్ట్రవ్యాప్తంగా సమీకృత రిజిస్ట్రేషన్ విధానాన్ని అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యాలయాల నిర్మాణానికి జిహెచ్ఎంసి ➤ మిగితా 7లో

## ఏసీబీని ఆశ్రయించిన బాధితునికి బెదిరింపులు

- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఈర్షాద్
- రక్షణ కల్పించాలని విజ్ఞప్తి

**తాండూరు అగస్టు 20(జనంసాక్షి) :** ఏసీబీకి పట్టిస్తావంటూ నా ఇంటి మీదికి దాడికి వచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలని తాండూరు పోలీస్ స్టేషన్ లో బీఆర్ఎస్ యువ నాయకులు ఇర్షాద్ ఫిర్యాదు చేశారు. తాండూరు మున్సిపల్ కార్యాలయంలో ప్రభుత్వ అధికారులు పనులు చేసేందుకు లంచంగా డబ్బులు అడిగినందుకు వారిని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అయితే ఏసీబీ అధికారులకు పడ్డుపడ్డ మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ రమేష్ తమ్ముడు నాగేష్, పట్టించినందుకు నన్ను (ఇర్షాద్ ) బెదిరించారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఇర్షాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా ఇర్షాద్ మీడియాతో మాట్లాడుతూ తన ఇంటి మీదకు వచ్చి దాడికి చేస్తారని బెదిరింపులకు పాలుపడుతున్నారని సమాచారంతో వారిపై చర్యలు తీసుకొని తనకు రక్షణ కల్పించాలని బుధవారం తాండూర్ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లుగా తెలిపారు. లంచం తీసుకోవడం నేరమని తెలిసిన తీసుకుంటూ ప్రభుత్వ అధికారులు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఏసీబీ ని ఆశ్రయిస్తే నువ్వు ఎలా ఏసీబీకి ఫిర్యాదు చేస్తావని చంపుతామని బెదిరిస్తున్నారని అన్నారు. నగేష్, మరియు అతనికి సహకరిస్తున్న నాగు ఈ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మున్సిపల్ అధికారిని ఏసీబీకి పట్టించిన తనపై కొందరు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఇలాంటి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. తనకు ఏమైనా జరిగితే రమేష్ సోదరుడు నగేష్, బాతుల నాగులే బాధ్యులవు తారని అన్నారు. అలాగే ఈ విషయంలో ఎస్పీకి కూడా ఫిర్యాదు చేస్తామని తెలిపారు.



## రైల్వే స్టేషన్లో పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### దక్షిణ మధ్య రైల్వే శాఖ సికింద్రాబాద్ డీఆర్ఎం డా. గోపాల క్రిష్ణన్

**తాండూరు అగస్టు 20(జనంసాక్షి) :** అమృత్ భారత్ పథకం కింద చేపడుతున్న రైల్వే స్టేషన్ల పనులను త్వరగా పూర్తి చేయాలనీ దక్షణ మధ్య రైల్వే శాఖ సికింద్రాబాద్ డీఆర్ఎం డా. గోపాల క్రిష్ణన్ అన్నారు. బుధవారం తాండూరు రైల్వే స్టేషన్ ను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. స్టేషన్లో వేయిటింగ్ హాల్, ప్లాట్ ఫారం పునరుద్దీకరణ, ఎస్కలేటర్, లిఫ్ట్ తదితర పనుల తిరును చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమృత్ భారత్ కింద చేపడుతున్న పనులు పూర్తి చేయాలని, ప్రయాణికులకు మెరుగైన వసతులు కల్పించేందుకు పనులు పూర్తి చేసే విధంగా ఆదేశాలు జారీ చేసినట్లుగా తెలిపారు.

## వరద ప్రవాహంతో జంట జలాశయాల గేట్లు ఎత్తివేత



**రాజేంద్రనగర్, ఆగస్టు 20 (జనం సాక్షి) :** ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జంట జలాశయాలైన హిమాయత్ సాగర్ ఉస్మాన్ సాగర్ లు నిండుకుండలా మారాయి. హిమాయత్ సాగర్ నీటిమట్టం 1763.50 అడుగులు కాగా, బుధవారం జలాశయంలోకి 1600 క్యూసెక్కుల వరద నీరు చేరడంతో 1763 అడుగుల వరకు వరద ప్రవాహం వచ్చి చేరింది. దీంతో అధికారులు ఒక అడుగు వరకు గేటు పైకెత్తి మూడు అడుగుల ఎత్తు వరకు పైకెత్తి నీటిని దిగువ ప్రాంతాలకు వదిలారు. బుధవారం తాజాగా ఉస్మాన్ సాగర్ జలాశయం (గండిపేట్ పేట) కు వరద ప్రవాహం పెరిగింది. ఉస్మాన్ సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 1790 అడుగులు, బుధవారం 1788.60 అడుగులకు చేరింది. బుధవారం వరకు 1200 క్యూసెక్కుల ఇన్ఫ్లోవరద ప్రవాహం జలాశయంలోకి వచ్చి చేరుతుంది. దీంతో జలమండలి రెవెన్యూ అధికారులు కలిసి రెండు గేట్ల ద్వారా ఒక అడుగు మేర గేటు పైకెత్తి 226 క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతానికి వదిలారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు, గండిపేట మండలం తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, నార్సింగ్ మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ➤ మిగితా 2లో

# రియల్ ఎస్టేట్ బ్రోకర్ల కన్ను..

- మాకు న్యాయం చేయాలని నాగిరెడ్డిపల్లి రైతుల ఆవేదన
- తహాశీల్దార్ పద్మావతికి వినతిపత్రం అందజేత

**బొంరాస్ పేట,ఆగస్టు 20 (జనం సాక్షి):** గత 70 సంవత్సరాలుగా భూమినే నమ్ముకుని బతుకుతున్న మా భూములపై రియల్ ఎస్టేట్ బ్రోకర్ల కన్ను పడిందని మాకు న్యాయం చేయాలని కోరుతూ బుధవారం మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామ రైతులు తహసిల్దార్ పద్మావతికి వినతి పత్రం అందజేశారు. రైతులు రామ లింగం, కేశవులు, రాములు, హన్మయ్య,అంజిలయ్య,వెంకటేష్, కృష్ణయ్య తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని సర్వే నంబర్ 16,17,38,50,56,53,59లో 15 మంది రైతులం 10 ఎకరాల 27 గంటల భూమిని గత 70 సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని,మాకు టెనెంట్ భూమి వారసత్వంగా సంక్రమించిందని, ఇప్పటికీ పంటలను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న మా భూములపై రియల్ ఎస్టేట్ బ్రోకర్ల కన్ను పడడంతో బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నామని వాపోయారు. ఆ భూమికి



సంబంధించిన అసలు పట్టాదారు 70 సంవత్సరాల క్రితం నుండి లేదు ఇదే అదునుగా భావించి కొందరు బడా వ్యాపారస్తులు మా నుండి డబ్బులు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారని,మా అనుమతి లేకుండా భూమిని పేరు మార్చడం చేరాదని తహసిల్దార్ ను వేడుకున్నారు.

### సీసీ కెమెరాలు ధ్వంసం...

# సంగమేశ్వర ఆలయంలో చోరీ




**తాండూరు (జనంసాక్షి) :** వికారాబాద్ జిల్లా యాలాల మండలం సంగం ఖుర్దు గ్రామ సమీపం లోని సంగమేశ్వర దేవాలయంలో చోరీ జరిగింది. ఆలయంలో అర్ధరాత్రి ఎవరు లేని సమయంలో గుడి ప్రాంగణంలోని సీసీ కెమెరాలు ధ్వంసం చేశారు. గుడిలోకి ప్రవేశించి ఉండిని పగలగొట్టి ఉన్న నగదును ఎత్తుకెళ్లారు. ఉదయం ఆలయ పూజారి వచ్చి చూసేసరికి విషయం బయటికి వచ్చింది. దీంతో పూజారి పోలీసులకు ఆలయ చైర్మన్ లకు సమాచారం ఇవ్వగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. అయితే ఆలయంలో ఇదివరకే 5 సార్లు చోరీ జరగడంతో గ్రామస్తులు బెంబేలు ఎత్తుతున్నారు.

## రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీస కరుణాకర్ రెడ్డి



**కేశంపేట్ , ఆగస్టు 20 (జనంసాక్షి):** దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మ రణీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీస కరుణాకర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి మాట్లా డుతూ... భారత ప్రధానిగా రాజీవ్ గాంధీ దేశంలో అనేక సంస్కరణలు తెచ్చి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మహా నాయకుడని కొనియాడారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో దేశం పురోగమించేందుకు కీలకం నిర్ణయాలను తీసుకోవడం జరిగిందన్నారు. రాజీవ్ గాంధీ కుటుంబం మొత్తం దేశానికి, దేశ ప్రజల సేవ కోసం అంకితమైం దన్నారు. ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఆయన చూపిన బాటలో నడవాలని కరుణాకర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు రాణి, నాయకులు వై. గిరి యాదవ్, విజయ రెడ్డి , అనసూయమ్మ, ఎదిరే నాగేశ్వర్ , అయిలా పురం హరీశ్వర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, భీమయ్య, పాల్గొన్నారు.

## ఉప్పల్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి

- విజయపురి,న్యూ విజయపురి కాలనీలో రూ.కోటిన్నరతో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు
- పనులను పరిశీలించిన కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ ఆగస్టు 20 (జనంసాక్షి):** ఉప్పల్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ డివిజన్ విజయపురి కాలనీ,న్యూ విజయపురి కాలనీ లో రూ.కోటి 50 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు.డివిజన్ లోని అన్ని కాలనీలలో సీసీ రోడ్లు, డ్రైనేజీలను నిర్మాణాలను చేస్తున్నట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి చెప్పారు.ఉప్పల్ డివిజన్‌ను సమస్యలు లేని డివిజన్ గా, ఆదర్శ డివిజన్‌గా తీర్చి దిద్దుతున్నట్టుగా తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఈ వెన్నల గౌడ్ , రాములు,శ్రీపతి నరేందర్ రెడ్డి, మాధవరెడ్డి, నరసింహారెడ్డి, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుంకు శేఖర్ రెడ్డి , మస్తాన్ రెడ్డి, మధు, జంగారెడ్డి, లక్ష్మణ్, రాజేందర్, తుమ్మల దేవి రెడ్డి, భీమ్ సేన్, మోహన్ నాయక్, సల్ల ప్రభాకర్ రెడ్డి, ఈగ అంజయ్య, సుదర్శన్, బొడిగ మల్లేష్, ఉమారాణి, శివయ్య, గర్దాస్ వెంకటేష్ పాల్గొన్నారు.

## మొదలైన కారిడార్, రహదారి పనులు

- ఉప్పల్‌లో వరంగల్ జాతీయ రహదారిపై సాగుతున్న పనులు
- సీఎం రేవంత్‌రెడ్డిగారి,మంత్రి వెంకటరెడ్డి ఆదేశాలు.. ఫలించిన పరమేశ్వర్‌రెడ్డి ప్రయత్నం



**ఉప్పల్ ఆగస్టు 20 (జనంసాక్షి):** ఉప్పల్‌లో ఎట్టకేలకు వరంగల్ జాతీయ రహదారిపై పనులు ప్రారంభమయ్యాయి. ఏకకాలంలో ఎలివేటెడ్ కారిడార్, రహదారి పనులు ప్రారం భమయ్యాయి. దీనికి ప్రధాన కారణం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిల దృష్టికి ఉప్పల్ నియో జక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వ ర్‌రెడ్డి కారిడార్, రహదారి విషయాన్ని తీసుకెళ్లడమే. వారిద్ద రూ సానుకూలంగా స్పందించడంతో పాటు వెంటనే కారిడార్, రహదారి పనులను చేపట్టాలని జీహెచ్‌ఎంసీ, ఆర్‌అండ్‌బీ శాఖల అధికారులకు ఆదేశించడంతో పనులకు మోక్షం కలిగింది. ఉప్పల్–నారపల్లి వరకు ఎలివేటెడ్ కారిడార్ పనులను చేపట్టి ఏడేళ్లు దాటింది. సగం కూడా పనులు కాలేదు. మరో వైపు కింద రహదారి ఇటీవల కురుస్తున్న వర్షాలతో గుంతలు పడి అధ్వానంగా మారింది. ఈ విషయాన్ని పరమే శ్వర్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డి , మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ రెండు రకాల పనులను సమన్వ యంతో సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని ఆర్‌అండ్‌బీ, జీహెచ్ ఎంసీఅధికారులకు ఆదేశించడంతో పనులుచకచక సాగుతున్నాయి.

## యాచారంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**యాచారం,ఆగస్టు 20 (జనంసాక్షి):** ఆధునిక భారత రూపకర్త, ఐటీ విప్లవ పితామహుడు, మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 81వ జయంతిని యాచారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మస్కు నర్సింహా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ అందజేశారు. ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ ఐటీ రంగంలో చేసిన విశేష కృషి ఫలితంగానే దేశం నేడు సాంకేతిక రంగంలో దూసుకుపోతోందని, ఆయన ముందు చూపు, పట్టుదల, అంకితభావమే దీనికి కారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గులామ్ అక్బర్, జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్, నాయకులు ఉప్పల భాస్కర్, మోటే శ్రీశైలం, వరికుప్పల తిరుమలేష్, రెడ్డి వెంకట్ రెడ్డి,పాశం జయ ప్రకాష్, వివిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన

- అసిస్టెంట్ కలెక్టర్



**కొడంగల్ ,ఆగస్టు 20 (జనంసాక్షి):** కొడం గల్ మండలంలో అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనిం గ్) శ్రీ హర్ష చౌదరి శనివారం ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు.తనిఖీల్లో భాగం గా ఆయన వైష్ణవి ఏజెన్సీస్ వద్ద నిల్వలను పరిశీలించి, రైతులు అధికంగా నానో యూరియా వినియోగించేల సూచించా లన్నారు. అలాగే ఇటీవల చోటు చేసుకున్న అకాల వర్షాల నేపథ్యంలో రైతులు పంటలకు తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చా రు. దుకాణంలో ఉన్న ఎరువుల స్టాక్‌ను ఈ–పాస్ మెషిన్‌లోని రికార్డులతో సరిపోల్చి, గ్రౌండ్ బ్యాలెన్స్ కూడా సరిగ్గా ఉందని ధృవీ కరించారు. రైతులు ఎరువుల కొరత లేకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ రాజరత్నం, సహాయ వ్యవసాయ సంచాల కులు శంకర రాథోడ్, వ్యవసాయ విస్తరణ అధికారులు రాజు రాథోడ్ ,శ్రీపతి రెడ్డి పాల్గొన్నారు.

## పెద్దెముల్‌లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**పెద్దెముల్ ఆగస్టు 20:** ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు పెద్దెముల్ మండల కేంద్రంలో బుధవారం, టిపిసిసి మైనార్టీ రాష్ట్ర కన్వీనర్ ఎండి రియాజ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండాపురం గోపాల్, ఆధ్వర్యంలో భారత రత్న,మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రాజీవ్ గాంధీ భారతదేశానికి ఆధునికతకు నాంది పలికిన దూరదృష్టి కలిగిన నాయకుడని, దేశాన్ని సాంకేతిక రంగంలో ముందుకు తీసుకెళ్లడానికి చేసిన కృషి మరువలేనిదని తెలిపారు. ఆయన ప్రవేశపెట్టిన సాంకేతిక విప్లవం, పంచాయతీ రాజ్ వ్యవస్థ, యువతకు అవకాశాలు కల్పించడంలో చూపిన దృక్పథం నేటికీ ప్రేరణనిస్తుందని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ దేశంలో సమగ్రాభివృద్ధి కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని, ముఖ్యంగా గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, యువత శక్తీకరణకు ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్మరణీయమై ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆయన చూపిన దారిలో నడుస్తూ ప్రజల సేవలో ముందంజలో ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమము లో పాల్గొన్నవారు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్,మాజీ మండల పరిషత్ కో ఆప్షన్ మెంబర్ యం.డి.నసీర్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు బుదరం వెంకయ్య. కార్యదర్శి వడ్ల అనందచారి, గోపాల్ పూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి కోళ్ళ గోపాల్. గాజుల ఇబ్రహీం కుమ్మరి విఠల్. అరవింద్ సమేల్ శబీర్ పాల్గొన్నారు.

## ఉచిత వైకుంఠ రధంను ఏర్పాటు చెయ్యడం అభినందనీయం

- మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్



**శామీర్ పేట్ (జనంసాక్షి):** ప్రజల కోసం మాజీ ఎంపీటీసీ దప్పు సాయి బాబ ఉచిత వైకుంఠ రథం ఏర్పాటు చెయ్యడం అభి నందనీయమని మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. బుధవారం రోజు తుంకుంట మున్సిపాలిటీ పరిధి లోని శామీర్ పేట్ వార్డులో మాజీ ఎంపీటీసీ దప్పు సాయిబాబా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారి తండ్రి కీ. శే బిక్షపతి జ్ఞాపకార్ధంగా ఉచిత వైకుంఠ రథం వాహనాన్ని మేడ్చల్ నియోజక వర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. పదవి ఉన్నా లేకున్నా మాజీ ఎంపీటీసీ సాయి బాబా లాంటి వారు ప్రజల కోసం పాటు పడి సేవా చేసిన వారికీ ప్రజలు అండగా ఉంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ మొహమ్మద్ ముజీబుద్దీన్, సీఐ శ్రీనాథ్,మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మల పల్లి నర్సింహులు యాదవ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రిజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి,శామీర్ పేట్ మాజీ ఎంపీటీసీ సాయి బాబా, మాజీ సర్పంచ్ కిషోర్ , నాయకులు కృష్ణారెడ్డి, గాదె వెంకటేష్, ఐలయ్య, రవీందర్ రెడ్డి, నర్సిహ్మా రెడ్డి, బాబు, బిక్షపతి, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీకి ఘన నివాళులు



**మల్కాజిగిరి,ఆగస్టు21(జనంసాక్షి):** దివంగత భారత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ 81వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్ లు ఎస్ ఆర్ ప్రసాద్,ఇందిరా చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నేరెడ్ మెట్ చౌరస్తా లో రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు.

# ప్రశ్నార్థకంగా ఓటు హక్కు...! ?

- ఎన్నికల కమిషన్ రాజ్యాంగ సంస్థగా పనిచేయడంలేదు
- సిపిఐ ప్రధాన కార్యదర్శి రాజా
- ఎర్ర చొక్కాలతో సిపిఐ కార్యకర్తలు

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 20 (జనంసాక్షి) :** రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అయిన ఓటు హక్కు ప్రశ్నార్థకంగా మారిందని సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండేలా చూడడంలో భారత ఎన్నికల సంఘం రాజ్యాంగ సంస్థగా లేదా తటస్థ సంస్థగా పని చేయడం లేదని మండిపడ్డారు. అందుకే బిహార్‌లో పెద్ద ఎత్తున ఉద్యమం ప్రారంభమైందన్నారు. రాజ్యాంగం, ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షించబడాలంటే బిజెపిని, ప్రధాని మోదీని అధికారం నుంచి దించి వేయాల్సిందేనన్నారు. అందుకు లౌకిక, ప్రజాతంత్ర పార్టీలన్నీ ఒకే వేదికపైకి వచ్చి బిజెపిని, మోదీని గద్దె దించేందుకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మేడ్చల్ మల్కాజ్ జిల్లాలోని 'కామ్రేడ్ పొట్లూరి నాగేశ్వరరావు నగర్' గాజుల రామారంలోని 'కామ్రేడ్ ఎన్.బాలమల్లేశ్ హాల్' (మహారాజా గార్డెన్స్)లో మూడు రోజుల పాటు జరిగే సిపిఐ రాష్ట్ర 4వ మహాసభను బుధవారం అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభమైంది. మహాసభ ప్రారంభోత్సవ సభలో డి.రాజా ప్రసంగిస్తూ ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చిన అనంతరం రాజ్యాంగంపై దాడి పెరిగిందన్నారు. పార్లమెంట్ పనిచేయనివ్వడంలేదని, అదిపని చేయకపోతే ప్రజాస్వామ్యం అంతమవుతుందని, ప్రజాస్వామ్యం విధ్వంసం అవుతుందని హెచ్చరించారు. అర్హులైన ప్రజలందరికీ ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ఎన్నికల కమిషన్ ఉండగా, బిహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ పేరుతో పాలకులకు ఇష్టం లేని ఓటర్లను పెద్ద ఎత్తున తొలగించే కార్యక్రమం చేస్తున్నారని విమర్శించారు. త్వంలో ఎన్నికలు జరిగే తమిళనాడు, కేరళ, బెంగాల్ రాష్ట్రాలలో ఎన్నికల కమిషన్ ఎలా పనిచేస్తుందనేది పెద్ద సమస్య అన్నారు. అర్హులైన వారందరికీ ఓటు హక్కును కల్పించేందుకు రాజ్యాంగ బద్ధమైన ఎన్నికల కమిషన్ అధికారాలు ఉన్నాయని, కానీ ప్రస్తుతం ఆ సంస్థ రాజ్యాంగ బద్ధమైన సంస్థగా పనిచేయడం లేదని విమర్శించారు. ఎన్నికల కమిషన్ అర్హులైన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించాలని సిపిఐ డిమాండ్ చేస్తున్నదని, అర్హులైన వారు తమ ఓటు హక్కును కోల్పోతున్నారని, ప్రజాస్వామ్యం ఎక్కడ అమలు జరుగుతున్నదని నిలదీశారు. బిహార్ ఎస్ నిలుపుదల చేయాలని సుప్రీం కోర్టులో సిపిఐ తరపున స్వయంగా తాను పిటిషన్ దాఖలు చేసినట్టు రాజా వెల్లడించారు. భారత్ హిందూత్వ దేశం, మతతత్వ రాజ్యాంగా మారితే దేశానికే పెద్ద విపత్తుగా పరిణమిల్లుతుందని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఏనాడో హెచ్చరించారు. భారతదేశాన్ని కాపాడాలంటే బిజెపికి వ్యతిరేకంగా, ఆర్‌ఎస్‌ఎస్ కు వ్యతిరేకంగా లౌకిక, ప్రజాస్వామ్య శక్తులన్నీ ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అందుకే ఇండియా కూటమి ఏర్పాటైందని, దాని ఏర్పాటులో సిపిఐ కీలక పాత్ర పోషించిందని రాజా తెలిపారు. ఇండియా కూటమిలో భాగస్వాములు కూడా పరస్పర సహకారం, సర్దుబాటు అవసరమని సూచించారు. ఓటు హక్కును 18 ఏళ్ళక సవరించిన ఘనత సిపిఐదే ఇటీవలనే దేశ స్వాతంత్ర్య దినోత్సవం జరిగిందని, స్వాతంత్ర్యం రాకముందు భారతదేశం బ్రిటీష్, ఫ్రెంచ్, పోర్చుగీస్ వలస పాలనలో ఉండేదని, అప్పట్లో ఎన్నికలు జరిగాయని, కానీ ఓటు హక్కు అందరికీ ఉండేది కాదని, సంపన్నులు, ఉన్నతస్థాయి వ్యక్తులకు మాత్రమే ఓటు హక్కు ఉండేదన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే భారతదేశంలో 21 ఏళ్లు దాటిన పౌరులందరికీ మతాలు, ప్రాంతాలు,స్త్రీ,పురుష బేధం లేకుండా వయోజన ఓటు హక్కును రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కల్పించారని తెలిపారు. , సిపిఐ నేత సి.కె.చంద్రప్పన్ పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న సమయంలో వయోజన ఓటు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించాలని పార్లమెంట్ ప్రస్తావించగా, నాటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ అంగీకరించడంతో 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ కులం, మతం, ప్రాంతం అనే తేడాలు లేకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారన్నారు. భారతదేశంలో స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే వయోజనులైన పురుషులతో సమానంగా మహిళలకు కూడా ఒకే సమయంలో ఓటు హక్కు లభించిందన్నారు. కానీ అమెరికాలో , యురోపియన్ దేశాల్లో చాలా కాలం పురుషులకు మాత్రమే ఓటు హక్కు ఉండేదని, అనేక పోరాటాలు తరువాతనే మహిళలకు ఓటు హక్కు దక్కిందన్నారు. భారతదేశంలో అత్యంత ధనికులైన అదానీ, అంబానీ ఓటుకు, సామాన్య ప్రజల ఓటుకు ఒకే విలువ ఉంటుందని, అది అంబేద్కర్ గొప్పతనమని చెప్పారు. అదే విధంగా ఓటుతో పాటు ప్రతి మనిషికి ఒకే విలువ ఉండే సమాజం కావాలని ఆయన ఆకాంక్షించారని గుర్తు చేశారు.




**ఉప రాష్ట్రపతి ఎన్నిక రాజకీయ యుద్ధం**

ఉప రాష్ట్రపతి ఎన్నికలు దేశ చరిత్రలో ఎంతో కీలకమని, ఈ ఎన్నిక రాజకీయ యుద్ధం అని రాజా అన్నారు. దేశ ఉప రాష్ట్రపతి ధన్ ఎందుకు రాజీనామా చేశారని ఆయన ప్రశ్నించారు. ధన్ రాజీనామాకు ఆయన అనారోగ్యం కారణం కాదని, రాజకీయ కారణం ఉన్నదని, అదేమిటో ఇప్పటికీ ఎవరికీ తెలియదన్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలో ఇండియా కూటమి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిని ప్రకటించారని, సిపిఐ కూడా మద్దతు ప్రకటించిందని, లౌకిక పార్టీలు అన్నీ జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఉప రాష్ట్రపతిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి గెలుపొందితే దేశ భవిష్యత్ రాజకీయాలలో తీవ్ర ప్రభావం చూపుతుందని, చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని రాజా తెలిపారు. ఎన్నికల్లో సిపిఐ బలం పెరగాలి కార్మికులు, రైతులు, మహిళలు, కమ్యూనిస్టు పార్టీని మరింత బలోపేతం చేయాలని రాజా పిలుపునిచ్చారు. తెలంగాణలో సిపిఐ అత్యంత బలమైన పార్టీ అని, ప్రస్తుతం ఒక్క ఎంఎల్ ఎంఎల్ ప్రాతినిధ్యం వహిస్తున్నారన్నారు. స్వాతంత్ర్య సమరంలో ముందుండి పోరాటం చేసిన కమ్యూనిస్టు పార్టీ నాయకులు జైలు శిక్ష అనుభవించారన్నారు. నిరంకుశ నిజాంకు వ్యతిరేకంగా మట్టి మనుషులతో బంధూకులు పట్టించి సాయుధ సమరాన్ని నడిపిన చరిత్ర సిపిఐదన్నారు. కమ్యూనిస్టు పార్టీ చీలికతో కొంత బలహీనమైందని, దీనిని అధిగమించేందుకు దేశంలోని కమ్యూనిస్టు పార్టీలు, మేధావులను ఏకం చేసేందుకు కీలకపాత్ర పోయించాలని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజాను ఆయన కోరారు. రాజకీయా లు వ్యాపారంగా మారాయని, తెలంగాణ విప్లవగడ్డపై క మ్యూనిస్టులుగా కమ్యూనిస్టుల పాత్ర ఏమిటనేది మహా సభలో ఆత్మపరిశోధన చేసుకోవాలని సూచించారు. నిరం కుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన వీర తెలంగాణ సా యుధ పోరాట చరిత్రను మరుగున పడేసేందుకు ప్రయ త్నాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు నాటి తెలంగాణ రైతాం గ సాయుధ పోరాటమే స్ఫూర్తి అని, అయితే మాజీ సిఎం కెసిఆర్ తానే ఒక వీరునిగా చెప్పుకుంటున్నారని, సాయు ధ పోరాటాన్ని తామే నడిపించినట్టు చరిత్రను బిజెపి వక్రీకరిస్తున్నారన్నారు. సినీ నటులు మాదాల రవి మాట్లా డుతూ కమ్యూనిస్టు శక్తులన్నీ ఏకమై పోరాటం చేసినప్పుడే సామాన్యుడి గుండె ప్రతిధ్వనిస్తుందని, కుల్లుతున్న వ్యవస్థను కూకటి వేళ్లతో పీకేస్తారని అన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో సాంస్కృతిక విప్లవం రావాల్సిన అవసరం ఉన్నదన్నారు. మతతత్వ శక్తులను ఎదుర్కొవాలంటే డబ్బు లు ప్రధానంగా మారిన ఎన్నికల వ్యవస్థపై అందరూ కలిసి పోరాటం చేయాలన్నారు. కళ కాసుల కోసం కాదని, సామాన్యులలో చైతన్యం తీసుకురావడం కోసమని, ప్రజా కళాకారులందరూ ప్రజలను చైతన్య వంతులను చేసినప్పుడే ప్రజలలో చైతన్యం వస్తుందన్నారు. మానవ సంబంధాలను మట్టి కరిపించే విధంగా ప్రస్తుత సినిమా లు, సీరియల్స్ ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఎర్రమల్లెలు లాంటి సినిమాలు తీసిన మాదాల రంగారావు కూడా కమ్యూనిస్టు పార్టీ తయారు చేసిన ఆయుధం అన్నారు. ముఖ్యఅతిథిగా రాజా, అతిథులుగా సిపిఐ జాతీయ కార్యదర్శులు డాక్టర్ కె.నారాయణ, సయ్యద్ అజీజ్ పాల్గొన్నారు. సభలో సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సందేశాలిచ్చారు. మహాసభ ఆహ్వాన సం ఘం అధ్యక్షులు ఎం.డి. యూసుఫ్ అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఎ కూనంనేని సాంబ శివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి, పశ్య పద్మ, సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట రెడ్డి, కె.శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాస రావు, సిపిఐ ఎంఎల్ నెల్లికంటి సత్యం, మాజీ ఎంఎల్ పి.జె.చంద్రశేఖరరావు, సిపిఐ సీనియర్ నాయకు లు కందిమళ్ల ప్రతాపరెడ్డి, కవి, రచయిత ఏటుకూరి ప్రసాద్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంతరావు, కళవేన శంకర్, ఎం.బాల నరసింహ, వి.ఎస్.బోస్, ఇ.టి.నరసింహ, ప్రముఖసినీ నటుడు రవి, ఆహ్వాన సంఘం అధ్యక్షుడు డి.జి. సాయిల్ ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి ఇ.ఉమా మహేశ్ పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

- రామంతాపూర్‌లో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి



**ఉప్పల్ ఆగస్టు 20 (జనంసాక్షి):** ఉప్పల్ నియోజ కవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు జరిగాయి. సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, యూత్, కాంగ్రెస్ ,ఎన్ఎస్ యుఐ,మహిళా కాంగ్రెస్ ,ఎస్.సి. సెల్,బి.సి. సెల్‌నాయకులుపెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## రౌడీ షీటర్ల బైండోవర్

**మల్కాజిగిరి, ఆగస్టు 21 (జనంసాక్షి):** వినాయక చవితి వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా, నేరెడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నలుగురు రౌడీ షీటర్లను మరియు గత ఏడాది వినాయక చవితి ఊరేగింపులో సఫిల్‌గూడ వద్ద గొడవపడిన పప్పు యాదవ్, మహేష్ యాదవ్, పంజా శ్రీకాంత్, శివకుమార్ యాదవ్‌లను మల్కాజిగిరి తహసీల్దార్ ముందు బైండోవర్ చేశారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాలలో వీరు ఎలాంటి గొడవలకు పాల్పడకుండా ఉండేందుకే ఈ చర్యలు తీసుకున్నట్లు సీఐ సందీప్ కుమార్ తెలిపారు.

## వ్యక్తి అదృశ్యం

- నేటికి లభించని ఆచూకీ



**శంకర్ పల్లి ఆగష్టు 20 (జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం అంతప్పగూడ గ్రామానికి చెందిన అంతగోని శ్రీనివాస్ గౌడ్ జూలై 27 తేదీన శంకర్ పల్లి వెళ్తున్నట్టు ఇంటి నుండి బయలుదేరి వెళ్లాడు తర్వాత తిరిగి రాలేదు దీంతో కుటుంబ సభ్యులు శంకర్ పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు పై పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు కానీ ఇప్పటివరకు ఆ వ్యక్తి ఆచూకీ ఎక్కడ లభించలేదు అయితే కుటుంబ సభ్యులు ఈ వ్యక్తి ఎవరికైనా కనిపిస్తే ఈ నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు.

## దేశ యువతకి స్ఫూర్తి రాజీవ్ గాంధీ

- జయంతి వేడుకలో పాల్గొన్న తోటకూర వజ్రేష్ యాదవ్




**బోడుప్పల్ ఆగష్టు 20 (జనంసాక్షి) :** దేశ యువతకు స్ఫూర్తి రాజీవ్ గాంధీ అని మేడ్చల్ నియో జక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అని అన్నారు.బుధవారం బోడుప్పల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డి అధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో రాజీవ్‌గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ దేశానికి సాంకేతిక పరిజ్ఞానంలో అందించడంలో ఆయన కృషి ఎనలేనిదని కొనియాడారు.ఆయన స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు క్రమశిక్షణతో ముందుకు సాగి పార్టీని బలోపేతం చేసి రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు.దేశానికి యువత సేవ అవసరమని 21 సంవత్సరానికే ఎమ్మెల్యేగా పోటిచేసే అవకాశం కల్పించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ యాదవ్,సీనియర్ నాయకులు రాపోలు రాములు,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మహిళా అధ్యక్షురాలు సమతా యాదవ్,మాజీ కార్పొరేటర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు,సీనియర్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## గణపతి మండపాలకు అనుమతులు తప్పనిసరి




**బషీరాబాద్,ఆగస్టు 20 (జనంసాక్షి):** మండల పరిధిలో గణపతి మండపాల నిర్వాహకు తప్పనిసరిగా నిబం ధనలు పాటించాలని ఎస్.ఐ నూమన్ అలీ తెలిపారు.ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ గణపతి మండపాలు ఆన్‌లైన్‌లో https://policeportal. tspolice. gov. in /index.htm దరఖాస్తు చేసుకోవాలని, విద్యుత్ అధికారుల అనుమతి తప్పనిసరి, డిజెలకు అనుమతి లేవు,రాత్రి 10 గం టలు దాటిన తర్వాత మైక్‌లు వాడొద్దు,నీఘా పరికరాలు, పాయింట్ బుక్ ఏర్పాటు చేయాలి.కమిటీ సభ్యుల పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలి, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు పోలీసులకు వెంటనే తెలియజేయాలి, నిమజ్జనం కోసం ప్రభుత్వం, గ్రామపంచాయతీ, పోలీస్ శాఖ సూచించిన అధికారిక నిమజ్జన స్థలాలు మాత్రమే ఉపయోగించాలి.పోలీస్ స్టేషన్లో ఇచ్చి న అనుమతి కాపీని మండపంలో తప్పనిసరి అన్ని ఎస్.ఐ నూమన్ అలీ తెలిపారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు మరువ లేనివి

- జైపాల్ రెడ్డి



**శామీర్ పేట్ (జనంసాక్షి):** మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ 81వ జయంతి సందర్భంగా బుధవారం తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవర యాంజాల్‌లో కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రిజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ తూంకుంట మున్సి పల్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి , మున్సిపల్ 4 వ వార్డు మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి ,శ్రీ సీతారామ స్వామి దేవస్థానం ధర్మకర్తలు ఎల్లెంకి భారతి ,గుడిసేని హరికృష్ణ ,మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజ బోయిన శ్రీనివాస్ యాదవ్ ,కార్యదర్శి తిగుళ్ల మురళి గౌడ్ ,కోశాధికారి చింతల నర్సింహా రెడ్డి ,మున్సిపల్ కాంగ్రెస్ ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి తిగుళ్ల దర్శన్ గౌడ్ ,కాంగ్రెస్ నాయకులు బాణాల జనార్దన్ రెడ్డి ,మిర్యాలకర్ సాయి కుమార్ ,గట్టు ప్రదీప్ కుమార్ ,రాజనాల శ్రీధర్ రెడ్డి ,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కత్తి రమేశ్ ,జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి వజ్జల శేశాంత్ ,వార్డు యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కత్తి భరత్ ,తదితరులు పాల్గొన్నారు.



**కాప్రా (జనంసాక్షి):** తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, బక్కని నర్సింహులు ఆధ్వర్యంలో, బుధవారం షాద్?నగర్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా “మహాకుంభాభిషేకం నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువజన నాయకుడు సాయి నాగార్జున , తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



**కాప్రా (జనంసాక్షి):** దేశానికి ప్రధానిగా రాజీవ్ గాంధీ సేవలు మరువలేని అని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు , కాప్రా డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ పత్తి కుమార్ పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ గారి జయంతి సందర్భంగా మౌలాలి హౌసింగ్ బోర్డ్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో మేడ్చల్ జిల్లా మాజి ఉపాధ్యక్షుడు మొసలి శ్రీనివాస్ రెడ్డి మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు విక్టరి జోష్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ఐటి విప్లవ పితామహుడు రాజీవ్ గాంధీ

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి
- ఆరుట్ల నోముల గ్రామాల్లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమాలు



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 20 (జనంసాక్షి):** ఐటీ విప్లవ పితామహుడు, రాజీవ్ గాంధీ అని ఆధునిక భారత రూపకల్పన కోసం ఆయన విశేషంగా కృషి చేశారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం మాజీ ప్రధానమంత్రి భారతరత్న రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలను మంచాల మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ఆరుట్ల గ్రామ శాఖ అధ్యక్షకార్యదర్శులు రావుల భాషయ్య, దాసరమోని రమేష్, నోముల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పల్లాటి రవీందర్, కందకట్ల ఇంద్రారెడ్డి, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ముందుచూపు వల్లే భారతదేశం ఇప్పుడు ఆర్థిక, సాంకేతిక రంగాల్లో పటిష్టంగా మారిందని, స్థానిక సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్, యువతకు 18ఏండ్లకే ఓటు హక్కు కల్పించడం వంటి నిర్ణయాలు రాజీవ్ గాంధీ హయాంలో తీసుకున్నవే అని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, మాజీ సర్పంచ్ లు అనంగల్ల యాదయ్య, వల్లూరి ముత్యమయ్య, మోహన్ నాయక్, మాజీ ఎంపీటీసీ పల్లాటి జయానందం, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిమల్ల చంద్రయ్య, మార సురేష్, అంతటి రాజుగౌడ్,పాశం వెంకటేష్, పంబాల బుగ్గరాములు, జైపాల్‌రెడ్డి, పాల్గొన్నారు.

# ప్రతి ఉపాధ్యాయునికి ఓపిఎస్ అమలు చేయాలి

- పిఆర్టియు టిఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామల మహేందర్ రెడ్డి



**మొయినాబాద్ ఆగస్టు 20 (జనంసాక్షి):** పెన్షన్ అనేది ప్రతి ఉపాధ్యాయునికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ అమలు చేసే వరకు పిఆర్టియు టీఎస్ పోరాడుతూనే ఉంటుందని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామల మహేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డిలు అన్నారు. బుధవారం అజీజ్ నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో మండల అధ్యక్షుడు జక్కని బందయ్య ప్రధాన కార్యదర్శి మల్లేపల్లి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సిపిఎస్ అంతం పిఆర్టియు టిఎస్ పంతం అని నినాదాలు చేస్తూ..మహాధర్న పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు సామాల మహేందర్ రెడ్డి కార్యదర్శి కృష్ణారెడ్డిలు పాల్గొని వారు మాట్లాడుతూ...సిపిఎస్ అమలు చేసిన సెప్టెంబర్ 01 విద్వ దినం అని అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులు తన జీవితాంతం కష్టపడి పనిచేసే వృద్యాపంలో గౌరవప్రదమైన జీవితం గడపాలంటే ప్రతి ఉపాధ్యాయునికి పెన్షన్ తప్పనిసరి ఇవ్వాలని పేర్కొన్నారు. పెన్షన్ అనేది ప్రతి ఉపాధ్యాయునికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని అన్నారు. తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ అమలు చేసేంతవరకు పిఆర్టియు టీఎస్ పోరాడుతూనే ఉంటుందని పేర్కొన్నారు. అందరూ సెప్టెంబర్ 01 ఇందిరాపార్క్ వద్ద సిపిఎస్ ను బంద్ పెట్టి ఓపిఎస్ కు ప్రాణం పోసి మా ధర్నాకు సార్లు వచ్చి విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పిఆర్టియు టిఎస్ అధ్యక్షుడు జక్కని బంధయ్య, ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, మండల విద్యాధికారి మల్లయ్య,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రఘునాథ్, శేఖర్ రెడ్డి, ఎండి అబ్దుల్ హమీద్, వెంకటయ్య, లక్ష్మణ్, శివకుమార్, భీమ్లా యాదగిరి, విజయ్ కుమార్, వెంకటరెడ్డి, ప్రతాప్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, రాజయ్య, యాదయ్య, రవి, రాజు, సురేందర్ రెడ్డి, విజయభాయి, శ్రీదేవి, మంగ, రాములు, సుధాకర్, నరసింహ, పాల్గొన్నారు.

### గణేష్ మండపం వద్ద తప్పనిసరిగా

## సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

- డీజేలకు అనుమతి లేదు
- ఇబ్రహీంపట్నం ఏసిపి కె వి పి రాజు
- యాచారంలో గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులతో సమావేశం




**ఇబ్రహీంపట్నం ఆగస్టు 20 (జనంసాక్షి):** ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలందరూ కలిసి పండుగలు జరుపుకోవాలని ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజు అన్నారు. బుధవారం యాచారం మండల కేంద్రంలోని సాయి శరణం గార్డెన్లో గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులతో సమావేశాన్ని యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండపాల్లో గణేష్ విగ్రహాన్ని ప్రతిష్ఠించేవారు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్లో నమోదు చేసుకోవాలని ప్రతి వినాయకుడి మండపం వద్ద కచ్చితంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. డీజేలకు అనుమతి లేదని అనుమతి లేకుండా డీజే లు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. సెప్టెంబర్ 6లోపు వినాయక నిమజ్జనాన్ని పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫార్మాసిటీ సిఐ సత్యనారాయణ, ఎస్సై లు మధు, సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### నిరాశ్రయులైన కుటుంబానికి న్యాయం చేయాలి

- బీజేపీ మండల అధ్యక్షుడు బొంగు మల్లేష్



**దోమ ఆగస్ట్ 20 (జనంసాక్షి):** దోమ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రాజమోని సత్తెమ్మ గృహం భారీ వర్షాలకు కూలిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాన్ని వీఆర్ఏ డప్పు గోపాల్ తో కలిసి బీజేపీ మండల అధ్యక్షుడు బొంగు మల్లేష్ పరామర్శించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వం తరఫున బాధితులకు వెంటనే పరిహారం, గృహ నిర్మాణ సహాయం అందించాలని డిమాండ్ చేశారు.ప్రజల ప్రాణాలు ప్రమాదంలో ఉన్నా, ప్రభుత్వం మాత్రం కళ్ళు మూసుకుని చూస్తుందని,నిరాశ్రయులైన కుటుంబాలకు తక్షణ సహాయం అందించకపోతే బీజేపీ పార్టీ తరఫున నిరసన తెలుపుతామని హెచ్చరించారు.వర్షాల కారణంగా నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే గుర్తించి, అర్హత ఉన్న వారికి పరిహారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువ నాయకుడు శ్రీశైలం పాల్గొన్నారు.

# విద్యార్థులకు రాజకీయ చైతన్యం, సామాజిక చైతన్యం అందించేది

- ఎస్ఎఫ్ఐ విద్యార్థులకు అండగా ఎస్ఎఫ్ఐ

**చేవెళ్ల, ఆగస్టు 20 (జనంసాక్షి):** విద్యార్థులకు రాజకీయ చైతన్యం, సామాజిక చైతన్యం అందించేది ఎస్ఎఫ్ఐ అని, విద్యార్థులందరూ ఎస్ఎఫ్ఐలో సభ్యత్వం తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శిలు ఎర్రవల్లి శ్రీనివాస్, బేగరి అరుణ్ కుమార్ అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని పాఠశాలలు, కళాశాలల్లో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శిలు ఎర్రవల్లి శ్రీనివాస్, బేగరి అరుణ్ కుమార్ మాట్లాడుతూ...భారత విద్యార్థి ఫెడరేషన్ అధ్యయనం పోరాటం నినాదాలతో 1970లో ఏర్పడి నిరంతరం విద్యారంగ సమస్యలపై పోరాడుతూ, సమస్యల పరిష్కారం అయ్యే వరకూ నిలు స్తున్న ఏకైక సంఘం అని అన్నారు. నిరంతరం విద్యార్థుల కోసం పోరాటాలు నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ సంఘంలో సభ్యులుగా చేరాలని పిలుపు నిచ్చారు. ఎస్ఎఫ్ఐ సభ్యత్వం తీసుకోవడం అంటే కేవలం ఒక సంస్థలో చేరడం మాత్రమే కాదనీ, ఒక ఉద్యమంలో భాగమై, సమాజంలో మార్పు తీసుకురావడానికి కృషి చేయడమేనని తెలిపారు. ఎస్ఎఫ్ఎఐ ద్వారా ఎంతో మంది విద్యార్థులు



నాయకత్వ లక్షణాలను మెరుగుపర్చుకోవడమే కాకుండా, రాజకీయంగా ఎదిగినవారు ఎందరో ఉన్నారని వివరించారు. ఈ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి చరణ్ గౌడ్, చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షుడు రేష్వంత్, డివిజన్ నాయకులు మాల చందు, రాము, ఇర్ఫాన్, శ్రీశైలం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి చరణ్ గౌడ్, చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షుడు రేష్వంత్, డివిజన్ నాయకులు మాల చందు, రాము, ఇర్ఫాన్, శ్రీశైలం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రపంచ చరిత్ర మహా సభలో మానసిక

# ఆరోగ్యం పై పరిశోధన పత్రం సమర్పించనున్న

- డాక్టర్ నోముల వెంకటేశ్వర్లు

**హయత్ నగర్, ఆగస్టు 20 (జనంసాక్షి):** హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లోని చరిత్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నోముల వెంకటేశ్వర్లుకు శ్రీలంకలోని పెరడెనియ యూనివర్సిటీలో ఆగస్టు 22 నుండి 24, 2025 వరకు జరగబోయే 3వ ప్రపంచ చరిత్ర మహాసభలో పరిశోధన పత్రం సమర్పించేందుకు ఎంపికయ్యారు. "ప్రాచీన భారతదేశ మానసిక ఆరోగ్య దృక్పథాలు వేద సాహిత్యం నుండి మధ్యయుగ ఆచారాల వరకు" అనే తన పరిశోధన పత్రంలో డాక్టర్ వెంకటేశ్వర్లు చరిత్ర, మనోవిజ్ఞానం, యోగా మేళవింపులో తన ప్రత్యేక నైపుణ్యాన్ని ప్రతిబింబించారు. ప్రాచీన కాలంలో మానసిక ఆరోగ్యాన్ని ఎలా అర్థం చేసుకున్నారో, చికిత్సా విధానాలు, ఆయుర్వేదం పాత్రలను ఆయన విశ్లేషించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పరిశోధన పత్రం ఎంపిక పట్లఅంత ర్జాతీయ వేదికపై విశిష్ట పండితుల సనసన చోటు కల్పించిందని వారు తెలియజేశారు. ప్రాంతీయ సంయుక్త డైరెక్టర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్, తెలంగాణ జారీ చేశానివారు తెలిపారు. ఈ సందర్భం గా ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సహచరులు, డాక్టర్ వెంకటేశ్వర్లు భారతదే శానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్ట తెస్తున్నా రని వారు సంతోషం వ్యక్తం చేశారు.



# హయత్ నగర్ చరిత్ర, గొప్పతనం ప్రతిబింబించేలా బొడ్రాయి ఉత్సవాలు

- బొడ్రాయి ఉత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

**హయత్ నగర్, ఆగస్టు 20 (జనంసాక్షి):** హయత్ నగర్ గ్రామంలో అక్టోబర్ 9,10,11,12 వ తేదీ లలో జరిగే బొడ్రాయి (నాభిశిల) ప్రతిష్టాపన కు అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణం లో ఆహ్వాన పత్రికను టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధు యాష్కీ గౌడ్, ఎల్బీనగర్ శాసన సభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి, గ్రామ పెద్దల ఆధ్వర్యం లో ఆవిష్కరరించారు. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ.. హయత్ నగర్ గ్రామ చరిత్ర, గొప్పతనం ప్రతిబింబించేలా బొడ్రాయి ఉత్సవాలను నిర్వహించాలని వారు అన్నారు. గ్రామస్తులు అందరు కులాలకు, రాజకీయాలకు అతీతంగా ఐక్య మత్యంతో ఉత్సవాలు నిర్వహించాలని వారు సూచించారు. తాను పుట్టి పెరిగిన గ్రామమైన హయత్ నగర్‌లో బొడ్రాయి ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమని, తన వంతుగా 2 లక్షల రూపాయలను విరాళంగా ఇస్తున్నట్లు వారు ప్రకటించారు. బొడ్రాయి పండుగ అనగానే తన చిన్నప్పుడు స్మృతులు గుర్తుకు వస్తున్నాయనివారు పేర్కొన్నారు. హయత్ నగర్ లో హనుమాన్, దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించే వారని వారు వెల్లడించారు. ఈ సందర్భం గా దేవి రెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే అక్టోబర్ నెలలో నిర్వహించే బొడ్రాయి పండుగ ను బేధాభి ప్రాయాలను పక్కనపెట్టి ఐకమత్యం తో ఉత్సవాల నిర్వహించాలని వారు సూచించారు. నా వంతు సహాయ సహకారాలు మీకు ఎల్లప్పుడూ ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ పాత కాలంలో ఏదైనా వేరే గ్రామానికి వెళ్ళాలన్నా, వేరే గ్రామం నుండి వచ్చేవాళ్ళ బొడ్రాయిని పూజించే వారని, గ్రామంలోకి ఏ దృష్ట శక్తులు రాకుండా బొడ్రాయి కాపాడుతుందని మన పెద్దల నమ్మకం అని వారు అభిప్రాయపడ్డారు.



మధ్యలో దీనిపై కొంత అశ్రద్ధ వహించడం వలన నేటి తరానికి అవగాహనా లేకుండా పోయిందన్నారు. మళ్ళీ పూర్వపు విదంగా బొడ్రాయి ని పూజించడం జరుగుతుందని, నగర విస్తరణలో భాగంగా కాలనీలు విస్తరించడంతో బొడ్రాయి పై అవగాహనా లేకపోవడం వల్ల మళ్ళీ ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. హయత్ నగర్ గ్రామం లో బొడ్రాయి పండుగను గ్రామ వాసులందరు అన్నివర్గాలు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించుకుందామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి, పీసీసీ కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్, మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ కళ్లెం రవీందర్ రెడ్డి, ఎల్బీనగర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ బోడ బిక్షపతి, నక్క రవీందర్ గౌడ్, దర్శన్ గౌడ్, కళ్లెం శంకర్ రెడ్డి, చెన్నగొని శ్రీధర్ గౌడ్, చెన్నగోని రవీందర్ గౌడ్, మల్లీశ్వరి రెడ్డి, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ సాగర్, మల్లేష్ ముదిరాజు, దిండు ప్రవీణ్ గౌడ్, తాటి చెట్టు సునీల్ గౌడ్, పండాల గుర్రం చరణ్ రెడ్డి, వివిధ కుల సంఘాల పెద్దలు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# చర్లపల్లి డివిజన్లో పర్యటించిన

### కార్పొరేటర్ శ్రీదేవి

**కాప్రా, ఆగస్టు20 (జనంసాక్షి) :** వర్షాకాలం నేపథ్యంలో చర్లపల్లి డివిజన్ ప్రజలకు ఇబ్బందులకు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పేర్కొ న్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని వెంకటరెడ్డి నగర్,మధుసూదన్ రెడ్డి నగర్ లో విస్తృతంగా పర్యటించారు ఈ సందర్భంగా కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ వర్షాకాలం కారణంగా డ్రెయి నేజ్ వ్యవస్థ పొంగిపోతూ కాలనీల్లో నీరు నిలిచిపోతున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. హైడ్రా,మాన్సూన్ ప్రత్యేక సిబ్బందిని వెంట తీసుకుని సమస్యాత్మక ప్రాంతాలను పర్యటించి, ఎప్పటికప్పుడు డ్రెయినేజ్ క్లీనింగ్ పనులు చేయాలని ఆదేశించారు. నీరు నిల్వ ఉండకుండా సకాలంలో చర్యలు తీసుకోవాలని, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తుందని స్పష్టంగా తెలియజేశారు. ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా, వర్షాకాలం పూర్తయ్యేం తవరకు నిరంతరం మాన్సూన్ టీమ్ అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. అలాగే కాలనీవాసుల ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించేలా సంబంధిత అధికారులను ఆదేశించారు.



### గురు నానక్ విద్య సంస్థలలో

# ఘనంగా జరిగిన ఒరియెంటేషన్ డే వేడుకలు

**ఇబ్రహీంపట్నం, ఆగస్ట్ 20, (జనంసాక్షి):** ఇబ్రహీంపట్నంలోని గురునానక్ విద్యాసంస్థలలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి కొత్త విద్యార్థుల కోసం ఒరియెంటేషన్ కార్యక్రమం నూతన విద్యార్థులు మరియు వారి తల్లి తండ్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం విద్యార్థుల జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించడంతోపాటు, సంస్థ యొక్క విలువలు, దృష్టికోణం విద్యా సంస్కృతిని వారికి పరిచయం చేసింది. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా ప్రయాగ్ కన్స్యూమర్ కేర్ సంస్థలో చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న శ్రీ కృతివాసన్ ఎస్, నోబుల్ 'క్యూ' కంపెనీ జనరల్ మేనేజర్ సురేష్ , హాజరయ్యారు. వారి విస్తృత పరిశ్రమ అనుభవం ఆధారంగా వారు విద్యార్థులకు ప్రేరణాత్మకంగా ప్రసంగిస్తూ, ఉన్నత లక్ష్యాలు పెట్టుకోవాలని, నిరంతర విద్య మరియు ఆవిష్కరణపై దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమానికి గురు నానక్ విద్య సంస్థల వైస్ చైర్మన్ మరియు గురు నానక్ యూనివర్సిటీ చాన్సలర్ అయిన సర్దార్ గగన్‌దీప్ సింగ్ కోహ్లీ అధ్యక్షత వహించారు. ఆయన విద్యార్థులను హృదయపూర్వకంగా ఆహ్వానిస్తూ, సమగ్ర విద్యను అందించడంలో సంస్థ తీసుకుంటున్న కృషిని వివరించారు. గురు నానక్ ఇన్‌స్టిట్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు గురు నానక్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డా. హెచ్.ఎస్. సైనీ విద్యా ప్రణాళిక,



పరిశోధన అవకాశాలు మరియు విద్యార్థుల అభ్యున్నతికి సంస్థ చేపట్టిన కార్యక్రమాలపై విశ్లేషణాత్మకంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్లు శ్రీనాథ రెడ్డి, సంజీవ్ శ్రీవాస్తవ, పార్థసారథి, వెంకట రావు, ప్రిన్సిపల్, రిషి సయాల్, అసోసియేట్ డైరెక్టర్ రంగనాయకులు, అసిస్టెంట్ డైరెక్టర్ కేదార్నాథ్, భాస్కర్ , విజయలక్ష్మి, ఇతర విభాగాధిపతులు, పాల్గొన్నారు.




# నిర్ణయాత్మక వ్యక్తి రాజీవ్ గాంధీ

**షాబాద్, ఆగస్టు 20(జనంసాక్షి):** ఆధునిక భావాలు, ఆధ్యాత్మిక సాంకేతిక పరిజ్ఞాన్ని దేశంలో ప్రవేశపెట్టిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధ వారం మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ తో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన వారికి ఓటు హక్కు కల్పించి దేశ భవిష్యత్తును నిర్ణయించే అవకాశం కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ డైరెక్టర్ సంజీవరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు గుండాల అశోక్, కుమ్మరి చెన్నయ్య, మాజీ సర్పంచులు బోకుల లింగం, యాదగిరి, మహేందర్ గౌడ్, నర్సిం లు, చిన్నయ్య, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు దండు రాహుల్ గుప్తా, సుభాష్ రెడ్డి, శ్రీనివాస్, అనంతరెడ్డి, ఏకాంబరెడ్డి పాల్గొన్నారు.



# హైదరాబాద్ నుంచి తాండూరుకు పుష్ పుల్ రైలు నడపండి

- మార్వాడి యువ మంచ్ సభ్యులు



**తాండూరు అగస్టు 20(జనంసాక్షి):** తాండూరు ప్రాంతం నుంచి హైదరాబాద్‌కు వెళ్లే ప్రయాణికుల సౌకర్యం కోసం గతంలో మాదిరిగా పుష్ పుల్ రైలు ను నడపాలని తాండూరు మార్వాడి యువ మంచ్ సభ్యులు సౌత్ సెంట్రల్ రైల్వే మేనేజర్ డా.గోపాల క్రిష్ణన్ కు విజ్ఞప్తి చేశారు. అమృత్ భారత్ స్టేషన్ కింద జరుగుతున్న పనులను సౌత్ సెంట్రల్ రైల్వే మేనేజర్ డా.ఆర్.గోపాల క్రిష్ణన్ రైల్వే అధికారులతో కలిసి బుధవారం తాండూరు రైల్వే స్టేషన్ లో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ మేరకు తాండూరు మార్వాడి యువ మంచ్ సభ్యులు తాండూర్ రైల్వే స్టేషన్‌లో నెలకొన్న సమస్యలపై, ప్రయాణికుల సౌలభ్యం కోసం చేయవలసిన పనులపై లిఖితపూర్వకంగా డిఆర్ఎంకు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా మార్వాడి యువ మంచ్ సభ్యులు అనిల్ కుమార్ సరడా, సచిన్ కుమార్ రాథీ, అరుణ్ కుమార్ మరియు జాతీయ మంచ్ సభ్యులు మన్మోహన్ సారాడా మాట్లాడుతూ తాండూర్ నుంచి హైదరాబాద్ కు రోజుకు వేలాది మంది ఉద్యోగస్తులు, విద్యార్థులు, వ్యాపారస్తులు, ప్రయాణం చేస్తుంటుంటారని సౌలభ్యం కొరకు ఉదయం 7 గంలకు , సాయంత్రం7గం" వేళలో గతంలో మాదిరిగా పుష్ పుల్ రైలు ను నడపాలని విజ్ఞప్తి చేసినట్లుగా తెలిపారు. దీనివలన రైల్వేకు ఆదాయంతో పాటు ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందని అన్నారు. అలాగే హుబ్లీ ,బీజాపూర్ ఎక్స్ప్రెస్ లో రిజర్వేషన్ బోగీల సంఖ్యను పెంచాలని, యశ్వంత్పూర్, గోరఖ్పూర్ , భువనేశ్వర్ పూన కు వెళ్లే రైలును తాండూర్ స్టేషన్‌లో ఆపాలని కోరినట్లుగా తెలిపారు. దీనికి డిఆర్ఎం డా.గోపాల క్రిష్ణన్ సానుకూలంగా స్పందించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్వాడి మంచ్ సభ్యులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంతోనే విస్తారంగా వర్షాలు



**రాజేంద్రనగర్, ఆగస్టు20 (జనంసాక్షి) :** పచ్చదనం పెంచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం విజయవంతంగా కొనసాగుతోందని బండ్లగూడ జాగీ ర్ మున్సిపల్ కార్పొరేషన్ 18 వ వార్డు ఓం నగర్ మాజీ కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్ గౌడ్ అన్నారు. బుధవారం కార్పొరేషన్ పరిధి లోని ఓం నగర్ కాలనీలో సురేష్ గౌడ్ కాలనీవాసులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి వనమహోత్సవ కార్యక్రమంలో ప్రజలను భాగస్వాములు చేసి మొక్కలు నాటడం ద్వారా రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసి జలా శయాలు నిండుకుండలా మారాయని, దీంతో కరువు ప్రాంతాలలో నీతి ఎద్దడి సమస్య పూర్తిగా తీరనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శ్యాములు గౌడ్, బాలాజీ నాయక్, లక్ష్మణ్, కిరణ్, బాల్ రాజ్ ,శేఖర్ ,వార్డ్ ఇంచార్జ వెంకటప్ప యాదగిరి పాల్గొన్నారు.

### కొట్టుకుపోయిన తాత్కాలిక రోడ్డు..

# ప్రజలకు తప్పని ఇబ్బందులు

- అదనంగా ఏడు కిలోమీటర్లు ప్రయాణించి మండలానికి చేరుకుంటున్న వాహనదారులు
- బొంరాస్ పేట 14 మి.మీ,దుద్యాల 15.2 మి.మీ వర్షపాతం నమోదు



**బొంరాస్ పేట/దుద్యాల,ఆగస్టు 20 (జనంసాక్షి):** మండల వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం స్పందించి ప్రజలు బిక్కుబిక్కు మంటూ గడుపుతున్నారు.గడచిన 24 గంటల్లో బొంరాస్ పేట మండలంలో 14 మి.మీ,దుద్యాలలో 15.2 మి.మీ వర్షపాతం నమోదయిందని ఏఎస్ఓ సుమలత తెలిపారు. హైదరాబాద్ బీజాపూర్ 163 వ జాతీయ రహదారి నుండి మండల కేంద్రానికి వెళ్లే దారిలో రూ.5 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న నూతన వంతెన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి.దీంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వంతెన పక్కన ఏర్పాటు చేసిన తాత్కాలిక రోడ్డు వరద ఉధృతికి కొట్టుకుపో యింది. నిత్యం వందల సంఖ్యలో మండల కేంద్రానికి రాకపోకలు సాగించే వాహనదారులు ప్రజలు గత పది రోజుల నుండి ఇబ్బందులు పడుతున్నారు.తుంకీమెట్ల నుండి బుర్రితండా,మెట్లకుంట మీదుగా మండల కేంద్రానికి చేరుకోవాలంటే నిత్య అదనంగా ఏడు కిలో మీటర్లు ప్రయాణించాల్సిన దుస్థితి ఏర్పడిందని వాహనదారులు వాపోతున్నారు.పలువురు ఉద్యోగులు బ్రిడ్జి సమీపంలో పార్కింగ్ చేసి ఒక కిలోమీటర్ నడుచుకుంటూ వెళ్లి విధులకు హాజరవుతున్నారు.

**పెద్ద చెరువుకు పెరిగిన పర్యాటకుల తాకిడి**

బొంరాస్ పేట పెద్ద చెరువు హైదరాబాద్ బీజాపూర్ 163వ జాతీయ సమీపంలో ఉండడంతో పర్యాటకుల తాకిడి రోజు రోజుకు పెరుగుతోంది.మరోవైపు జాలరులు ప్రతిరోజు వేటలో నిమగ్నమయ్యారు.

# తెలుగు వాడ ముదిరాజ్ భవన్‌లో

- ముదిరాజ్ ముఖ్య నాయకులు సమావేశం
- బీసీడి నుండి బీసీఎలోకి ముదిరాజ్ లను చేర్చాలి



**కొడంగల్, ఆగస్టు 20 (జనంసాక్షి):** కొడంగల్ నియోజకవర్గం లోని, తెలుగు వాడ ముదిరాజ్ భవన్‌లో బుధవారం కొడంగల్ నియోజకవర్గం ముదిరాజ్ ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించడం జరిగింది, దీన్ని ఉద్దేశించి మడిగె శీను ముదిరాజ్, జగతి అశోక్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ లను బిసి డి నుండి ఏ లోకి, మార్చడంలో కీలకంగా ఉన్న జీవో 15 అమలు చేయాలని, కామారెడ్డి డిక్లరేషన్ లో, సీఎం రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకోవాలని ముద్దిరాజ్ జీవితాంతం రుణపడి ఉంటారన్నారు.బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ 15 రోజులలో, ముదిరాజు లకు సానుకూలంగా రిపోర్టు ప్రభుత్వానికి ఇవ్వాలని, మరియు, మత్స్యకారులకు 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పేన్షన్ అమలు చేయాలని, ముదిరాజు కార్పొరేషన్ కి 1000 కోట్లు కేటాయించాలని, స్థానిక సంస్థల్లో జనాభా తమాషా ప్రకారం ముదిరాజులకు టికెట్లు కేటాయించి సముచిత స్థానం ఇవ్వాలని లేనిపక్షంలో ప్రభుత్వంపై పెద్ద ఎత్తున, నిరసన కార్యక్రమాలు, రాస్తారోకోలో, ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలోకూర వెంకటయ్య, బాలరాజ్,గుండుగారి తిరుపతయ్య, తోక ఆశప్ప,మాజీ జెడ్పిటిసి కోట్ల మైపాల్,అడ్వకేట్ వెంకటయ్య, అంజయ్య, బొంబాయి రాములు, ముదిగండ్ల హనుమంతు, హకీంపేట్ వెంకటయ్య, నారాయణ వివిధ గ్రామాల నుండి ముదిరాజులు మచ్చ సహకార సంఘం అధ్యక్షులు,ముదిరాజ్ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సహాస్ ఎన్జీవో ఆధ్వర్యంలో హైజానిక్ పై అవగాహన సదస్సు



**నిజాంపేట్ ఆగస్టు 20 (జనంసాక్షి):** కుతుబుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపల్ కార్యాలయం ఆఫీసు నందు 100 ప్రోగ్రాం లో భాగంగా మహిళ గ్రూపు సభ్యులకు "సహాస్ ఎన్ జీవో వారు బుధవారం హై జానీక్ పై అవగాహన సదస్సు నిర్వహించినారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దుండిగల్ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ మెప్మా పీడీ విజయలక్ష్మి, హాజరయ్యారు. రుతు క్రమంలో ఏ విధంగా జాగ్రత్తలు పాటించాలి, నాచురల్ డిస్పోజల్ సానిటరీ ప్యాడ్స్ వాడాలని వివరించినారు, అదేవిధంగా అందరూ ప్లాస్టిక్ ను నిషేధించాలని ప్లాస్టిక్ వాడకుండా ఉండాలని సూచించారు, ఈ కార్యక్రమంలో, అనిల్, మంజుల, సుహాస్ ఎన్ జి ఓ అనూష, మహిళ రిసోర్స్ పర్సన్స్, మహిళా గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా మైసమ్మ తల్లి బోనాలు

**షాబాద్, ఆగస్టు 20 (జనంసాక్షి):** ప్రతి శ్రావణ మాసంలో మండల పరిధిలోని కొమరబండలో మైసమ్మ తల్లి బోనాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తామని మాజీ సర్పంచ్ ఎషాల చంద్రశేఖర్ అన్నారు. బుధవారం డబ్బు వాయిద్యాల మధ్య పోతురాజుల విన్యాసాలతో గ్రామ దేవతకు మహిళలు భక్తిశ్రద్ధలతో బోనం నైవేద్యం సమర్పించి మమ్ములను చల్లంగా కాపాడు తల్లి అని వేడుకున్నారు. అలాగే ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణ మూడవ వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రమేష్, అంజయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అధ్యాపకులకు పీహెచ్‌డి రావడం అభినందనీయం



**మొయినాబాద్ ఆగస్టు 20 (జనంసాక్షి) :** సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకులుగా పని చేస్తున్న నలుగురికి పీహెచ్ డి పట్టా రావడం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపల్ విజయకోట అన్నారు. బుధవారం ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ తెలంగాణ సాంఘిక సంక్షేమ వికారాబాద్ మహిళా డిగ్రీ కళాశాలలో అధ్యాపకులుగా పని చేస్తున్న డాక్టర్ కె.మానస, డాక్టర్ కె.అండాలు, డాక్టర్ అర్పిత, డాక్టర్ నేహా టంక్ కామర్స్ వాణిజ్యంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఈ నెల 19వ తేదీన నిర్వహించిన 84వ స్నాతకోత్సవంలో ఈ అధ్యాపకులు పీహెచ్ డి పట్టా పొందారని తెలిపారు. ఈ సందర్భంగా వారిని ఆమె అభినందించారు. అధ్యాపకులుగా పని చేస్తూ పీహెచ్ డి పట్టా పొందడం ఎంతో అభినందనీయమన్నారు.

# కొడంగల్ ఐకెపి కార్యాలయంలో మండల వివో ఏలకు రివ్యూ సమావేశం



**కొడంగల్ ఆగస్టు 20 (జనంసాక్షి):** కొడంగల్ ఐకెపి కార్యాలయంలో మండల వివోఏలకు బుధవారం రివ్యూ సమావేశం ఏర్పాటు చేయటం జరిగిందని మండల విద్యాధికారి రామ్ రెడ్డి ,ఐకెపి ఎపిఎం గోపాల్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉల్లాస్ ప్రోగ్రాం లో డాటా ఎంట్రీ చేయుటలో అధికారులకు ఇచ్చిన టార్గెట్ 1800 లకు రెండు రోజులలో పూర్తి చేయాలని వివో ఏ లకు సూచించారు.ప్రతి వివోఏ 70 మంది నిరక్ష రాస్యుల డేటా ఎంట్రీ చేయాలని టార్గెట్ ఇవ్వడం జరిగింది.అందుకుగాను కొన్ని గ్రామాలు జీరో ఉన్నాయని ఇచ్చిన టార్గెట్ పూర్తి చేసుకుంటే ప్రాజెక్టు తీసుకునే చర్యలకు మీరే బాధ్యులు అగుదురని తెలిపారు.అదేవిధంగా ప్రతి వివోఏ సంఘాలలో లేనివారిని గుర్తించి వికలాంగుల, మిగిలిపోయిన సభ్యుల, వృద్ధుల, కిషోర్ బాలికల సంఘాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో సీసీలు, వివోఏలు, ఎంఎంఎస్ అధ్యక్షురాలు అంజమ్మ, కార్యదర్శి మాసనమ్మ, కోశాధికారి సత్యమ్మ, మహిళలు పాల్గొన్నారు.







# బోడుప్పల్‌లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

- **రాజీవ్ గాంధీ స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ బలోపేతం**
- **జయంతి సభలో తోటకూర వజ్రేష్ యాదవ్**

**ఘట్కేసర్, ఆగస్ట్ 20 జనం సాక్షి :** భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పని చేయాలని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. బుధవారం బోడుప్పల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నరసింహా రెడ్డి అధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో రాజీవ్‌గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. దేశ ప్రధానంగా పనిచేసి దేశాన్ని సాంకేతిక పరిజ్ఞానంలో ముందంజలో ఉంచిన ఘనత స్వర్గీయ రాజీవ్ గాంధీ కే దక్కుతుందని అన్నారు. ఆయన స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు క్రమశిక్షణతో ముందుకు సాగి పార్టీని బలోపేతం చేసి రాహుల్ గాంధీ ని ప్రధానిని చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ యాదవ్,సీనియర్ నాయకులు రాపోలు రాములు,మేడ్చల్ నియోజక వర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిలు విశ్వం గుప్త,మహిళా అధ్యక్షురాలు సమతా యాదవ్,మాజీ కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# రైతు, పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పరిధిలోని ప్రముఖ భవన నిర్మాణదారుల సహకారంతో నిధులు సమకూరుస్తున్నామని, ఇది పనితీరును మెరుగుపరచడంతో పాటు అవినీతిని తగ్గించి, దస్త్రాల ప్రాసెసింగ్‌ను వేగవంతం చేస్తుందని వివరించారు. మొదటి దశలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 సమీకృత భవనాలుగా మార్చనున్నట్లు సీఎం తెలిపారు. గచ్చిబౌలిలో నిర్మించనున్న ఈ కార్యాలయం భవిష్యత్తులో ఇతర కార్యాలయాలకు ఆదర్శంగా నిలుస్తుందని, స్లాట్ బుకింగ్ విధానం ద్వారా పారదర్శక, అవినీతి రహిత సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్‌తో పాటు రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారత రత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి

- **ఘన నివాళి అర్పించిన మున్సిపల్ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాలు యాదవ్**

**ఘట్కేసర్, ఆగస్టు 20 జనంసాక్షి :**
మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపల్ లోని డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదురుగా కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాల్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం భారత రత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అదేవిధంగా గవర్నమెంట్ కమ్యూనిటీ హాస్పటల్లో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, బి – బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, ఘట్కేసర్ మాజీ సర్పంచ్ అబ్బాసాని యాదగిరి యాదవ్ గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ సభ్యులు సిహెచ్ మచ్చేందర్ రెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కోరుబోతు నాగరాజు ముదిరాజ్తె, తు సమన్వయ కమిటీ మాజీ మండల అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి,ఋఎఫ్ఎస్ సి ఎస్ మాజీ డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు మీసాల సుధాకర్ రావు, కోశాధికారి పి.శశి ధరూర్, మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి



రెహ్మాన్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఫరూక్ భాయ్, యూత్ ప్రెసిడెంట్ బొక్క సంజీవ రెడ్డి, ఎస్సీ సెల్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి మేకల సునీల్ కుమార్,మైనారిటీ సెల్ సీనియర్ నాయకులు ఖయ్యాం భాయ్, కీసర గుట్ట దేవాలయ మాజీ డైరెక్టర్ మెరుగు నరేష్ గౌడ్, అంకుశాపూర్ మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి,అవుషాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సల్మాన్, అంకుశాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగి శంకర్, సీనియర్ నాయకులు విజయ్, గోద గణేష్ యాదవ్, సల్మాన్ రాజ్,2వ వార్డు అధ్యక్షులు నార్ల మల్లేష్ యాదవ్,నాయకులు శివ రాజు కిరణ్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేద ప్రజలకు వరం లాంటిది



**బొంరాస్ పేట,ఆగస్టు 20 (జనం సాక్షి):** ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేద ప్రజలకు వరం లాంటిదని కార్పోరేట్ స్థాయిలో మెరుగైన వైద్యం అందించేందుకు ఉపయోగపడు తుందని బాపల్లితండా మాజీ సర్పంచ్ మోత్యా నాయక్ అన్నారు.బుధవారం ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలోని సీత్యా నాయక్ తండాకు చెందిన కాట్రావత్ నందినికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కొడంగల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి సహకారంతో మంజూరైన రూ.50,000 విలువచేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేందర్ సింగ్,బాపల్లి సంతోష్ నాయక్,గోపాల్ నాయక్,భీమ్లా నాయక్,రూప్ సింగ్,తార్యనాయక్, దాస్యనాయక్ తదితరులు ఉన్నారు.

## బంధన్ ఫంక్షన్ హాల్లో పోచారం - ఘట్కేసర్ మున్సిపాలిటీల గణేశ ఉత్సవ కమిటీల సమావేశం

**పోలీసు అధికారులు - మండప నిర్వాహకులు పాటించవలసిన నియమ నిబంధనలు**



**ఘట్కేసర్, ఆగస్టు 20 జనంసాక్షి :** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలంలో వినాయక చవితి పండగ సందర్భంగా పోచారం– ఘట్కేసర్ మున్సిపాలిటీల మంటప నిర్వాహన ముఖ్య సమావేశం మంగళవారం భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఘట్కేసర్ – పోచారం మున్సిపాలిటీల మండప నిర్వాహకుల సమావేశం ఘట్కేసర్ లోని శివారెడ్డిగూడ బంధన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న పోలీసు అధికారులు, ప్రముఖులు మాట్లాడుతూ.. సమాజ శ్రేయస్సు దృష్ట్యా గణేష్ ఉత్సవ కమిటీ లు పాటించవలసిన నియమ నిబంధనలు పోలీసు అధికారులు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కార్యదర్శి బుచ్చిరెడ్డి, పార్లిమెంట్ ఇంచార్జి ఆనంద్, ఘట్కేసర్ సీఐ బాల స్వామి, ఎస్సై ప్రభాకర్, అసెంబ్లీ కన్వీనర్ రామతీర్థ, ఘట్కేసర్ మున్సిపల్ కన్వీనర్ అంకం చంద్రకాంత్, అసెంబ్లీ సభ్యులు భాను, వినాయక మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

## మహిళా గురుకుల కళాశాల ఐదుగురు అధ్యాపకులు డాక్టరేట్ పొందడం అభినందనీయం

**ప్రిన్సిపల్ డాక్టర్ ఇశ్రత్**



శామీర్ పేట్ ( జనం సాక్షి) : శామీర్ పేట్‌లోని తెలంగాణ మహిళా డిగ్రీ గురుకుల కళాశాలలోని ఐదు మంది అధ్యాప కురాలకు డాక్టరే ట్ పట్టా రావడం చాలా సంతోషంగా ఉందని ప్రిన్సిపల్ డాక్టర్ ఇశ్రత్ అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం 84వ స్నాతకోత్సవ కార్యక్రమం హైదరాబాదులోని ఠాగూర్ ఆడిటోరియంలో ఘనంగా జరిగిన కార్యక్రమంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన ఐదుగురు అధ్యాపకులకు వివిధ విభాగాలలో పరిశోధనలు చేసినందుకుగాను రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ, ఇస్రో చైర్మన్ వి నారాయణన్, వైస్ ఛాన్సలర్ ప్రొ.కుమార్ చేతుల మీదగా డాక్టరేట్ పట్టాను అందుకున్నారు.అందుకున్న వారిలో డా. వి.స్రవంతి (తెలుగు), డా. కీర్తి (జువాలజీ), డా. అనిత (కెమిస్ట్రీ), డా.లక్ష్మీప్రసన్న (స్టాటస్టిక్స్), డా. హైమావతి (ఫిజికల్ ఎడ్యుకేషన్) విభాగాల్లో డాక్టరేట్ అవార్డును సాధించినందుకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్ అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందించారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చేతన, అధ్యాపకులు, విద్యార్థినులు డాక్టరేట్ పొందిన ఐదుగురు అధ్యాపకులకు అభినందనలు తెలియజేశారు.

## కత్తి పుష్పలతకు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో డాక్టరేట్

**శామీర్‌పేట్, ఆగస్టు 20 (జనంసాక్షి):**



సిద్దిపేట జిల్లా శేరిపల్లి బందారం గ్రామానికి చెందిన కత్తి పుష్పలత, ఉస్మానియా విశ్వవిద్యాలయం 84వ స్నాతకోత్సవంలో ఇస్రో చైర్మన్ డాక్టర్ వి. నారాయ ణన్, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు. గణిత శాస్త్రంలో "న్యూమరికల్ స్టడీ ఆఫ్ ఎమ్‌హెచ్‌డీ డార్సీ ఫోర్చ్‌మర్ ఫ్లో ఆఫ్ నాన్–న్యూటోనియన్ నానో ఫ్లూయిడ్స్" అనే అంశంపై ప్రొఫెసర్ బండారి శంకర్ పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేసి ఈ ఘనత సాధించారు. ఉద్యోగంతో పాటు పరిశోధన కొనసా గిస్తూ, తమ్ముడు, చెల్లెలి పెళ్లిళ్లు చేసి, తాను పెళ్లి చేసుకొని అలియాబాద్ మున్సిపాలిటీ లాల్‌గడి మలక్‌పేట్‌కు కోడలిగా వచ్చారు. భర్త కత్తి యాదగిరి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారంతో పరిశోధ న పూర్తి చేసి డాక్టరేట్ సాధించిన పుష్పలతను కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు, గ్రామస్తులు అభినందించారు.

## మల్లారెడ్డి కాలేజ్ ఒరియంటేషన్ డే 2025

**నూతన విద్యార్థులకు మాజీ మంత్రి మల్లారెడ్డి దిశానిర్దేశం**

**ఘట్కేసర్, ఆగస్టు 20 జనంసాక్షి :**
మేడ్చల్ నియోజకవర్గం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మైసమ్మగూడలో ఉన్న మల్లారెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఆడిటోరియంలో జరిగిన ఒరియంటేషన్ డే 2025 కార్యక్రమంలో మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా అడ్మిషన్ తీసుకున్న విద్యార్థినులు, విద్యార్థులకు ఆయన దిశానిర్దేశం చేశారు.

